# సింగిల్ పేజీ కథలు

## కానుక

సిటీ నడిబొడ్డున అతిపెద్ద గిఫ్ట్ ఆర్టికల్స్ అమ్మే షాపు 'ప్రేరణ'. 'ఏం కొనాలి.. ఎలాంటిది కొనాలి' అన్న ఆలోచనలతో లోపలికి అడుగుపెట్టింది శ్రావ్య. చల్లనిగాలి, సువాసనలు వెదజల్లే రూం స్ప్రే మనసుని కుదుటపడేలా చేసాయి. రకరకాల గిఫ్ట్ ఆర్టికల్స్‌తో కళకళలాడుతోంది షాపంతా.



మంచి వస్తువు కొనాలి. అది చూసినప్పుడల్లా నేను గుర్తుకు రావాలి. ఏం కొనాలి.. అని మళ్లీ మళ్లీ ఆలోచనల్లో పడగానే ''ఏం కావాలి మేడమ్?'' అన్న సేల్స్‌మేన్ మాటలకి తేరుకుని ''గిఫ్ట్ ఆర్టికల్స్ కావాలి'' అంది ముక్తసరిగా శ్రావ్య.

''అకేషన్ ఏంటి మేడమ్?''

జవాబు లేదు మౌనం. మళ్ళీ సేల్స్‌మేన్ ప్రశ్న..

''బర్త్‌డే.. మేరేజ్ డే.. వేలంటైన్స్ డే.. దేనికోసం మేడమ్? లేదా గృహప్రవేశానికా?'' అని రకరకాల అకేషన్స్‌ని గుర్తుచేశాడు సేల్స్‌మేన్ అతి వినయంగా.

'ఏం చెప్పాలి?' అని స్వగతంలో అనుకుంటూ..

''కొన్ని రకాల మంచి గిఫ్ట్స్ చూపించండి'' అంది శ్రావ్య.

వాచీలు, దేవుడి బొమ్మలు, కళాఖండాలు, వాల్ పెయింటింగ్స్, ఫొటో ఆల్బమ్స్ ఇలా ఎన్నోరకాలు చూపించాడు.

ఏదీ నచ్చలేదు.

శ్రావ్య అటూ ఇటూ తిరుగుతూ ''ఇంకా మంచివి చూపించండి'' అంది.

''మేడమ్! అకేషన్ చెబితే చాలా ఈజీగా సెలక్ట్ చేసుకోవచ్చు. ఆ అకేషన్‌కి సంబంధించిన మంచి మంచి ఆర్టికల్స్ చూపించగలం'' అన్నాడు మళ్ళీ వినయంగా.

''నాకు మ్యారేజ్ ఫిక్స్ అయింది''

''కంగ్రాచ్యులేషన్స్ మేడం'' అని అతడనగానే...

''వినండి నే చెప్పేది''

''చెప్పండి మేడమ్''

''నేను నిన్నటిదాకా ఒక వ్యక్తిని ప్రేమించాను. అతడూ నన్ను ప్రేమించాడు. కానీ పెద్దలు నాకు మరో వ్యక్తితో పెళ్ళి నిర్ణయించారు. నేటి నుంచి మాజీ ప్రియుడు కాబోతున్న అతనికి మరపురాని కానుక ఒకటి ఇవ్వాలనుకుంటున్నా'' అని శ్రావ్య చెప్పగానే..

''ఓకే మేడమ్! క్షణంలో తెస్తా'' అని చెప్పి లోపల నుంచి జిగేల్‌మనే యాష్ ట్రే.. దానికి అటాచ్ చేయబడి విస్కీ బాటిల్ షేపులో ఓ పెన్ తీసుకొని వచ్చేడు. మేడిన్ ఇటలీ అని రాసివున్న ఆ ఆర్టికల్ చూడముచ్చటగానే వుండటంతో... ''ఓకే. ప్యాక్ చేసివ్వండి'' అంది శ్రావ్య.

**- భళ్ళమూడి నాగరాజు**
(రాయగడ, ఒరిస్సా)

## డబ్బుకన్నా విలువైనది

''అబ్బాయికి ఫోన్ చేసారా? ఎలా వున్నాడుట? అసలు ఇన్ని రోజుల నుంచి ఉత్తరం ఎందుకు రాయలేదని గట్టిగా అడిగారా లేదా!''

వంటింట్లో కూర కలుపుతూ.. కలుపుతూ అలాగే అట్లకాడ చేత్తో పట్టుకుని వరండాలోకి వచ్చింది శారద.

విప్పిన షూస్‌లో సాక్స్ పెడుతూ ''లేదు శారదా! అబ్బాయితో మాట్లాడటం అవలేదు. దగ్గర దగ్గర రెండు గంటలు ప్రయత్నిస్తేగాని ఆఖరికి లైను దొరకలేదు. 'అమ్మయ్య' దొరికింది కదా అనుకుంటే అబ్బాయి రూమ్‌లో ఫోన్ రింగవుతున్నా ఎవరూ రిసీవర్ తీయటం లేదు. అప్పటికీ ఆతృతనాపుకోలేక మూడు ఐఎస్‌డి బూత్‌ల నుంచి చేసి చూశాను. మళ్ళీ అదే పరిస్థితి. ఈరోజు హాస్పిటల్‌కి కూడా సెలవే కదా! మరి ఎక్కడికి వెళ్ళాడో, ఏమిటో అర్థం కావటం లేదు. బస్ బయల్దేరడానికి ఇంకా పది నిముషాలు సమయం వుందని డ్రైవర్ చెబితే బస్టాండ్ నుంచి కూడా చేసాను. అక్కడ వాడికి ఏ పనులున్నాయో ఏమిటో మనకేం తెలుసు. చూద్దాం.. మరో నాలుగు రోజులు చూసి అప్పటికీ ఏ కబురూ లేకపోతే ఈసారి వైజాగ్ మా తమ్ముడింటికి వెళ్ళి, రెండు రోజులుండైనా సరే విషయం కనుక్కుని వస్తాను'' శారద ఇచ్చిన కాఫీ తాగి అలసటగా వాలు కుర్చీలో కూలబడ్డాడు.

శారద గుండెలో బాధ సుడులు తిరుగుతోంది. తాము వుండేది ఫోన్ సదుపాయం లేని మారుమూల పల్లెటూర్లో. కొడుకు శరత్ వుండేదేమో అమెరికాలోని టెక్సాస్‌లో. ఎప్పుడైనా, ఎవరికైనా ఫోన్ చెయ్యాలనుకుంటే అరవై కిలోమీటర్ల దూరంలో వున్న టౌనుకి వెళ్ళి చెయ్యాలింది. అందుకే శరత్ ఎప్పుడూ ఫోన్ జోలికి వెళ్ళకుండా, పదిహేను రోజులకోసారి లెటర్ రాస్తుంటాడు. ఈసారి దగ్గర దగ్గర నెలరోజులవుతోంది వాడి ఉ